TG/TEL/25/A3731

నిజం

దృష్టి తెలుగు న్యూస్

WANTED
రిపోర్టర్లు కావలెను
నిజం దృష్టి తెలుగు న్యూస్
దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని అన్ని జిల్లా కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను
ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణలు రాయగల సామర్థ్యం ఉండాలి, అనుభవం గల వారికి ప్రాదాన్యత ఇవ్వబడును.
సెల్: 9247842354

హైదరాబాద్ | ఎడిటర్: వరుదు సుజాత | సంపుటి:-1 | సంచిక:-284 | పేజీలు:-4 | మంగళవారం 29-09-2026

Hydrabab | Editer name : varudu sujatha | volume:01, | issue:284 | pages:04 | Tuesday - 29-09-2026

రేవంత్‌పై బండి సంజయ్ ఫైర్
దేవుళ్లను కూడా విభజిస్తారా?

- రాముడు, శివుడి మధ్య రేవంత్ రెడ్డి రాజకీయ చిచ్చు పెడుతున్నారన్న బండి సంజయ్
- కులం, ప్రాంతం తర్వాత దేవుళ్లను కూడా విభజిస్తున్న కాంగ్రెస్ అని విమర్శ
- దక్షిణ కాశీ, దక్షిణ అయోధ్య ఉన్న రాష్ట్రంలో ఇలాంటి రాజకీయాలు సరికాదంటూ హితవు
- ప్రధాని మోదీ కాశీ విశ్వనాథుని భక్తుడని, వేములవాడకు వచ్చారని గుర్తుచేశారు
- ఓట్ల కోసం దేవుళ్లను వాడుకుని, ఇప్పుడు విభజిస్తున్నారని తీవ్ర ఆరోపణ

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ పార్టీ తన ఓటు బ్యాంకు - మిగతా 2 లో

ఇప్పుడు గుజరాత్
వర్సెస్ దేశం: రేవంత్ రెడ్డి

- కేంద్ర ప్రభుత్వంపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర విమర్శలు
- ఇది నార్త్ వర్సెస్ సౌత్ కాదు, గుజరాత్ వర్సెస్ దేశం అని వ్యాఖ్య
- ఓటర్ల జాబితా నుంచి 13 కోట్ల ఓట్లు తొలగించారని ఆరోపణ
- రాహుల్ గాంధీని కలిశాకే కాంగ్రెస్‌లో చేరానన్న రేవంత్

తెలంగాణ అభివృద్ధికి మోదీ సర్కార్ సహకరించడం లేదని విమర్శ

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర

నేపాల్‌లో జలవిలయం

- ★ 6 సెకన్లలో కళ్లముందే కుప్పకూలి నదిలో కలిసిపోయిన భారీ కొండ
- ★ ఈ ఘోర విపత్తుకు సంబంధించిన వీడియోలు వైరల్ అయ్యాయి
- ★ వరదలు, కొండచరియల వల్ల 24 మంది మృతి, పలువురు గల్లంతు
- ★ హిమపాతంలో చిక్కుకుని మరో ఇద్దరు మృతి, 10 మంది గల్లంతు

నేపాల్‌లో కురుస్తున్న భారీ వర్షాలు, - మిగతా 2 లో

తిరుమల వెంకన్నకు నిన్న భారీగా హుండీ ఆదాయం

- ఆదివారం నాడు శ్రీవారి హుండీకి రూ. 5.07 కోట్ల భారీ ఆదాయం
- నిన్న స్వామివారిని దర్శించుకున్న 83 వేల మందికి పైగా భక్తులు
- నేడు వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లు నిండి శిలాతోరణం వరకు క్యూలైన్లు
- సర్వదర్శనానికి 18 గంటల సమయం పడుతుందని అంచనా

యువకుడిపై చేయి చేసుకున్న మంత్రి

- తీవ్రంగా స్పందించిన రాహుల్ గాంధీ
- ఢిల్లీలో యువకుడిపై చేయి చేసుకున్న మంత్రి పర్వేశ్ వర్మ
- ఘటనపై తీవ్రంగా స్పందించిన కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ
- బీజేపీ నేతలకు ఓటర్లంటే భయం లేదంటూ విమర్శ
- ఇదంతా అధికార అహంకారమేనని రాహుల్ ఘాటు వ్యాఖ్యలు

తెలంగాణలో భగ్గుమంటున్న ఎండలు

2 లో..

- తెలంగాణపై ఎల్ నినో ప్రభావం
- సాధారణం కంటే 3 నుంచి 4 డిగ్రీలు పెరిగిన ఉష్ణోగ్రతలు
- నిజామాబాద్, మహబూబ్‌నగర్‌లో 35 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత
- రానున్న రెండు రోజుల్లో మరింత పెరగనున్న ఎండలు

హెచ్-1బీ వీసాలపై కొత్త నిబంధనలు

- భారీ ఫీజు వెనుక కారణం ఇదే: జేడీ వాన్స్
- హెచ్-1బీ వీసాలపై లక్ష డాలర్ల ఫీజును సమర్థించిన యూఎస్ వైస్ ప్రెసిడెంట్ జేడీ వాన్స్
- అమెరికన్ల స్థానంలో తక్కువ జీతాలకు విదేశీయులను నియమించుకోకూడదని స్పష్టీకరణ
- అత్యంత నైపుణ్యం కలిగిన వారితోనే అమెరికా ఆర్థిక వ్యవస్థ బలపడాలని వ్యాఖ్య - మిగతా 2 లో
- ఉద్యోగులను తొలగించే కంపెనీలు హెచ్-1బీ వీసాలు పొందకుండా చర్యలు
- కాంగ్రెస్‌లో మద్దతు లేనందునే ఫీజు వంటి
- పరిపాలనాపరమైన చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడి

మైలురాళ్ల కోసం ఆడను

- వన్డేల్లో 15,000 పరుగులు పూర్తి చేసిన విరాట్ కోహ్లీ
- సచిన్ తర్వాత ఈ ఘనత సాధించిన రెండో భారత ఆటగాడిగా రికార్డ్
- అత్యంత వేగంగా ఈ మైలురాయిని అందుకున్న కోహ్లీ
- శారీరకంగా ఫిట్‌గా ఉండటమే తన నిలకడకు కారణమని వెల్లడి

భారత స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ - మిగతా 2 లో

చిత్తూరు జిల్లాలో మరోసారి ఏనుగుల సంచారం

- అధికారులను అప్రమత్తం చేసిన పవన్ కల్యాణ్
- చిత్తూరులో సంచరిస్తున్న ఏనుగులను అడవిలోకి మళ్లించాలని పవన్ కల్యాణ్ ఆదేశం
- ఆపరేషన్ కోసం ముసలమడుగు నుంచి కుంకీ ఏనుగులను తీసుకురావాలని సూచన
- పంట నష్టపోయిన రైతులకు వెంటనే పరిహారం అందించాలని స్పష్టం
- మానవ-ఏనుగు ఘర్షణలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని దిశానిర్దేశం

TG/TEL/25/A3731
నిజం
దృష్టి తెలుగు న్యూస్
మంగళవారం 29-09-2026

నేపాల్‌లో జలవిలయం..

మొదటిపేజీ తరువాయి - వరదలు తీవ్ర విషాదాన్ని మిగిల్చాయి. ముస్తాంగ్ జిల్లాలో ఒక భారీ పర్వత భాగం కొద్ది సెకన్ల వ్యవధిలోనే కుప్పకూలి నదిలో కలిసిపోయిన దృశ్యాలు ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. ఈ భయానక దృశ్యాలు ఆ దేశంలో నెలకొన్న విపత్కర పరిస్థితులకు అద్దం పడుతున్నాయి. ముస్తాంగ్ జిల్లాలోని లేటే సమీపంలో ఒక భారీ పర్వత భాగం కేవలం ఆరు సెకన్ల వ్యవధిలోనే కాళీ గండకి నదిలోకి జారిపడింది. చార్‌ధామ్ యాత్రికులు చిత్రీకరించిన ఈ వీడియోలో, కొండచరియలు వేగంగా కిందికి దూసుకురావడంతో స్థానికులు భయాందోళనలతో కేకలు వేయడం వినిపిస్తోంది. ఈ ఘటన కారణంగా నదీ ప్రవాహానికి తాత్కాలికంగా ఆటంకం ఏర్పడింది. సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్న మరో వీడియోలో, కొండచరియలు విరిగిపడటంతో చెట్లతో పాటు ఒక ఇల్లు కూడా లోయలోకి కొట్టుకుపోయింది. 'ఘర్ గయా సక్యో (ఇల్లు పోయింది) అంటూ గ్రామస్థులు భయాందోళనలతో హాహాకారాలు చేయడం, ఒక మహిళ రోదిస్తున్న దృశ్యాలు చూసేవారిని కలచివేస్తున్నాయి. గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా సంభవించిన వరదలు, కొండచరియల విరిగిపడిన ఘటనల్లో ఇప్పటివరకు 24 మంది ప్రాణాలు కోల్పోగా, మరో 14 మంది గల్లంతయ్యారు. ప్రతికూల వాతావరణం కారణంగా పలు జిల్లాల్లో సహాయక చర్యలకు ఆటంకం కలుగుతోంది. మరోవైపు, మనాంగ్ జిల్లాలోని హిమ్లుంగ్ హిమాల్ బేస్ క్యాంప్ వద్ద సంభవించిన హిమపాతంలో ఇద్దరు మరణించగా, మరో 10 మంది ఆచూకి లభ్యం కాలేదు. నెల రోజుల క్రితం సంభవించిన భోటేకోశీ వరదల విషాదం నుంచి కోలుకోకముందే నేపాల్‌ను మరో విపత్తు చుట్టుముట్టడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది.

తిరుమల వెంకన్నకు నిన్న భారీగా హుండీ ఆదాయం

మొదటిపేజీ తరువాయి - కలియుగ ప్రత్యక్ష దైవం వేంకటేశ్వరస్వామి వారి హుండీకి భక్తులు భారీగా కానుకలు సమర్పించారు. తిరుమలలో నిన్న (ఆదివారం) ఒక్కరోజే శ్రీవారి హుండీ ఆదాయం రూ. 5.07 కోట్లుగా నమోదైనట్లు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) వెల్లడించింది. వారాంతపు సెలవు కావడంతో స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు భారీ సంఖ్యలో తరలిరావడంతో ఈ స్థాయిలో ఆదాయం సమకూరింది. టీటీడీ విడుదల చేసిన గణాంకాల ప్రకారం, సెప్టెంబర్ 27వ తేదీన మొత్తం 83,578 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. 31,137 మంది భక్తులు మొక్కులు చెల్లించుకుని తలనీలాలు సమర్పించారు. భక్తుల రద్దీకి అనుగుణంగా టీటీడీ విస్తృత ఏర్పాట్లు చేసింది. ఈ సందర్భంగా రికార్డు స్థాయిలో 4.39 లక్షల లడ్డూలను విక్రయించినట్లు అధికారులు తెలిపారు. అదేవిధంగా, దాదాపు 2.88 లక్షల మంది భక్తులకు అన్నప్రసాదాన్ని అందించారు. తిరుమలలోని అశ్విని ఆసుపత్రిలో 3,631 మందికి వైద్య సేవలు అందించినట్లు టీటీడీ పేర్కొంది. భక్తుల రద్దీ సోమవారం ఉదయం కూడా కొనసాగుతోంది. ప్రస్తుతం వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని అన్ని కంపార్ట్‌మెంట్లు నిండిపోయి, క్యూలైన్లు వెలుపల శిలాతోరణం వరకు విస్తరించాయి. సర్వదర్శనం టోకెన్లు లేని భక్తులకు శ్రీవారి దర్శనానికి సుమారు 18 గంటల సమయం పడుతుందని టీటీడీ అధికారులు అంచనా వేస్తున్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని, తిరుమలకు యాత్ర ప్రణాళిక చేసుకునేవారు ఈ విషయాన్ని గమనించాలని అధికారులు సూచిస్తున్నారు.

యువకుడిపై చేయి చేసుకున్న మంత్రి

మొదటిపేజీ తరువాయి - ఢిల్లీలో ఓ యువకుడిపై బీజేపీ మంత్రి భౌతిక దాడికి దిగిన ఘటనపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్రంగా స్పందించారు. అధికార మదంతో బీజేపీ నేతలు ప్రవర్తిస్తున్నారని, వారికి ఓటర్లంటే కనీస భయం లేదని ఆయన ధ్వజమెత్తారు. వివరాల్లోకి వెళితే... ఢిల్లీ పీడబ్ల్యూడీ మంత్రి పర్వేశ్ వర్మ ఆదివారం తన నియోజకవర్గ పరిధిలోని తిలక్ నగర్‌లో రోడ్ల పనులను తనిఖీ చేశారు. ఆ సమయంలో ఓ యువకుడు రహదారుల నిర్మాణంలోని లోపాలపై ప్రశ్నిస్తూ వీడియో తీయడం ప్రారంభించాడు. దీంతో ఆగ్రహానికి గురైన మంత్రి ఆ యువకుడి చెంపపై కొట్టారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో సర్వత్రా విమర్శలు వెల్లువెత్తాయి. ఈ ఉదంతంపై రాహుల్ గాంధీ మండిపడ్డారు. “ప్రజలు బహిరంగంగా ప్రశ్నిస్తే చెంపదెబ్బ, పేపర్ లీకేజీలపై నిలదీస్తే లాఠీఛార్జ్, పార్లమెంటులో గళమెత్తితే మైక్ ఆఫ్ చేయడం.. ఇవన్నీ అధికార అహంకారానికి నిదర్శనం” అని ఆయన పేర్కొన్నారు. ఓట్లు దొంగిలించి అధికారంలోకి వస్తున్నందునే, తప్పు చేస్తే ప్రజలు గద్దె దించుతారన్న భయం వారిలో లేకుండా పోయిందని రాహుల్ ఆరోపించారు. ఇలాంటి పార్టీలకు ప్రజల మద్దతుతో పనిలేదని ఆయన వ్యాఖ్యానించారు. రాహుల్ గాంధీ విమర్శలపై మంత్రి పర్వేశ్ వర్మ స్పందించారు. ఈ విషయం గురించి రాహుల్‌కు కనీస అవగాహన లేదని, ఆయన ఇటువంటి అంశాలకు దూరంగా ఉంటేనే మంచిదని హితవు పలికారు.

తెలంగాణలో భగ్గుమంటున్న ఎండలు

మొదటిపేజీ తరువాయి - తెలంగాణ రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు సాధారణం కంటే అధికంగా నమోదవుతున్నాయి. ఎల్ నినో ప్రభావం కారణంగా పగటి ఉష్ణోగ్రతలు 3 నుంచి 4 డిగ్రీల మేర ఎక్కువగా రికార్డవుతున్నాయి. ఫలితంగా రాష్ట్ర ప్రజలు అకాల వేడితో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నిజామాబాద్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో గరిష్ఠంగా 35 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఇది సాధారణం కంటే 4 డిగ్రీలు అధికం. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 34 డిగ్రీల ఉష్ణోగ్రత రికార్డు కాగా, హైదరాబాద్‌లో సాధారణ ఉష్ణోగ్రత 31.8 డిగ్రీలకు బదులుగా ప్రస్తుతం 34 డిగ్రీలుగా నమోదవుతోంది. ఎల్ నినో ప్రభావం వల్లే వాతావరణంలో ఈ మార్పులు చోటుచేసుకుంటున్నాయని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. రానున్న రెండు రోజుల్లో ఉష్ణోగ్రతలు మరో 2 డిగ్రీల మేర పెరిగే అవకాశం ఉందని వారు హెచ్చరించారు. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు.

హెచ్-1బీ వీసాలపై కొత్త నిబంధనలు

మొదటిపేజీ తరువాయి - హెచ్-1బీ వీసా వ్యవస్థపై అమెరికా ప్రభుత్వం తన కఠిన వైఖరిని కొనసాగిస్తోంది. కొన్ని హెచ్-1బీ వీసా దరఖాస్తులపై 100,000 డాలర్ల (సుమారు రూ.95లక్షలు) భారీ ఫీజు విధించాలన్న తమ యంత్రాంగం నిర్ణయాన్ని యూఎస్ వైస్ ప్రెసిడెంట్ జేడీ వాన్స్ గట్టిగా సమర్థించుకున్నారు. అమెరికా ఆర్థిక వ్యవస్థకు గణనీయంగా మేలు చేసే అత్యంత నైపుణ్యం కలిగిన నిపుణులను ఆకర్షించేందుకే హెచ్-1బీ వీసా ప్రోగ్రామ్ ఉండాలని, అంతేగానీ అమెరికన్ ఉద్యోగులను తొలగించి, వారి స్థానంలో తక్కువ జీతాలకు విదేశీయులను నియమించుకోవడానికి కాదని ఆయన స్పష్టం చేశారు. ఇటీవల 'ఆల్-ఇన్ పాడ్‌కాస్ట్'లో మాట్లాడిన జేడీ వాన్స్.. హెచ్-1బీ వీసాల వెనుక ఉన్న అసలు ఉద్దేశాన్ని వివరించారు. “తక్కువ జీతాలకు పనిచేసే విదేశీయులతో అమెరికన్లను భర్తీ చేయడానికి హెచ్-1బీ వీసా విధానం లేదు. అమెరికా ఆర్థిక వ్యవస్థను సుసంపన్నం చేయడానికి మాత్రమే ఇది ఉపయోగపడాలి” అని ఆయన అన్నారు. టెక్నాలజీ రంగంలో లేదా ఇతర కీలక రంగాలలో గణనీయమైన మార్పు తీసుకురాగల నిపుణులను కంపెనీలు ఆహ్వానించాలని ఆయన సూచించారు. ఈ విషయాన్ని ఆయన ఒక ఉదాహరణతో మరింత స్పష్టంగా వివరించారు. “ఉదాహరణకు, ఒక అమెరికన్ అకౌంటెంట్ ఏడాదికి 60,000 డాలర్ల జీతం తీసుకుంటుంటే, ఆ వ్యక్తిని తొలగించి అదే స్థానంలో ఒక విదేశీ ఉద్యోగిని 45,000 డాలర్లకే నియమించుకోవడం హెచ్-1బీ వీసా అసలు లక్ష్యం కాదు” అని వాన్స్ తెలిపారు. ఇలాంటి పద్ధతులను అరికట్టడానికే కఠిన నిబంధనలు అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. హెచ్-1బీ వీసా వ్యవస్థలో విస్తృతమైన చట్టపరమైన మార్పులు తీసుకురావడానికి అమెరికా కాంగ్రెస్‌లో రాజకీయ సంకల్పం తక్కువగా ఉందని, అందుకే తమ ప్రభుత్వం ఫీజుల పెంపు వంటి పరిపాలనాపరమైన చర్యలపై దృష్టి సారించిందని జేడీ వాన్స్ అంగీకరించారు. అంతేగాక పెద్ద ఎత్తున అమెరికన్ ఉద్యోగులను తొలగించిన కంపెనీలు, కార్మికుల కొరత ఉందని చెబుతూ మళ్లీ హెచ్-1బీ వీసాల కోసం దరఖాస్తు చేయకుండా నిరోధించే మార్గాలను కూడా తమ యంత్రాంగం పరిశీలిస్తోందని ఆయన వెల్లడించారు. హెచ్-1బీ వీసా వ్యవస్థను కఠినతరం చేసేందుకు జరుగుతున్న సంస్కరణల చర్చల నేపథ్యంలో వాన్స్ చేసిన ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

మన్మోహన్‌కు 'భారతరత్న' ఇవ్వాలి: ప్రధాని మోదీకి సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి

మొదటిపేజీ తరువాయి - ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం హైదరాబాద్‌లోని ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, విప్రో సర్కిల్ వద్ద మన్మోహన్ సింగ్ విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, మౌనాన్ని తన భాషగా మార్చుకుని, దేశానికి అద్భుతమైన పాలన అందించిన గొప్ప రాజనీతిజ్ఞుడు మన్మోహన్ సింగ్ అని కొనియాడారు. అంతటి మహనీయుడికి భారతరత్న ఇవ్వడానికి కేంద్ర ప్రభుత్వానికి ఉన్న అభ్యంతరం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఈ విషయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చొరవ తీసుకుని మన్మోహన్ సింగ్‌ను భారతరత్నతో సత్కరించాలని విజ్ఞప్తి చేశారు. పార్టీలకు అతీతంగా మేధావులను గౌరవించుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. దేశం క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడు మన్మోహన్ సింగ్ బాధ్యతలు చేపట్టారని రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. పీవీ నరసింహారావు, మన్మోహన్ సింగ్‌ల దార్శనికత వల్లే దేశంలో ఆర్థిక సంస్కరణలు వచ్చాయని, దాని ఫలితంగానే నేడు ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ వంటివి రూపుదిద్దుకున్నాయని పేర్కొన్నారు. భూసేకరణ చట్టాన్ని తీసుకువచ్చి, భూనిర్వాసితుల అంగీకారాన్ని తప్పనిసరి చేసిన ఘనత మన్మోహన్ సింగ్ ప్రభుత్వానిదేనని ఆయన స్పష్టం చేశారు. మన్మోహన్ సింగ్ జీవితం నేటి 'జెన్-జెడ్' సహా అన్ని తరాలకు స్ఫూర్తిదాయకమని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి. రమణ, రాష్ట్ర మంత్రులు శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

చిత్తూరు జిల్లాలో మరోసారి ఏనుగుల సంచారం

మొదటిపేజీ తరువాయి - చిత్తూరు జిల్లాలోని పలు గ్రామాల్లో సంచరిస్తూ ప్రజలను, రైతులను భయాందోళనలకు గురిచేస్తున్న ఏనుగుల గుంపును వెంటనే అడవిలోకి సురక్షితంగా మళ్లించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖల మంత్రి పవన్ కల్యాణ్ అధికారులను ఆదేశించారు. ఇందుకోసం ముసలమడుగు శిబిరం నుంచి కుంకీ ఏనుగులను రంగంలోకి దించాలని స్పష్టమైన సూచనలు జారీ చేశారు. సోమవారం పడిపుట్లబైలు సమీపంలో ఏనుగుల సంచారంపై అటవీ శాఖ ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. గత 15 రోజులుగా 11 ఏనుగులతో కూడిన గుంపు, దాని నుంచి విడిపోయిన మరో రెండు ఏనుగులు పడిపుట్లబైలు పంచాయతీ పరిధిలోని పుండ్లవల్లపల్లి, నడింపల్లి, కొండకిందపల్లి గ్రామాల్లో సంచరిస్తున్నాయని అధికారులు ఉప ముఖ్యమంత్రికి వివరించారు. ఈ ఏనుగులు వ్యవసాయ పంటలకు తీవ్ర నష్టం కలిగిస్తుండటంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం, ఒక ఏనుగుల గుంపు రహదారి దాటి మంగళంపేట బీట్‌లోకి ప్రవేశించగా, మరో రెండు ఏనుగులు చిత్తూరు వైపు కదులుతున్నాయని అధికారులు పేర్కొన్నారు. ఈ ఏనుగుల సంచారం వల్ల పాకాల, పులిచెర్ల, చంద్రగిరి మండలాల ప్రజలకు ముప్పు వాటిల్లే అవకాశం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ స్పందిస్తూ, ప్రజల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, మానవ-ఏనుగు ఘర్షణలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని దిశానిర్దేశం చేశారు. “ఏనుగుల కదలికలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి. అటవీ, పోలీసు, రెవెన్యూ, విద్యుత్ శాఖలు, హనుమాన్ బృందాలు సమన్వయంతో పనిచేయాలి. క్షేత్రస్థాయి బృందాలు నిరంతరం నిఘా ఉంచి, ప్రమాదం పొంచి ఉన్న గ్రామాల ప్రజలను అప్రమత్తం చేయాలి” అని ఆయన స్పష్టం చేశారు. ఏనుగుల వల్ల పంట నష్టపోయిన రైతులకు తక్షణం పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని పవన్ కల్యాణ్ అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి హాని కలగకుండా చూసుకుంటూనే, ఏనుగులను సురక్షితంగా తిరిగి అటవీ ప్రాంతంలోకి మళ్లించే ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. వన్యప్రాణుల సంరక్షణతో పాటు ప్రజల భద్రత, పంటల పరిరక్షణకు అన్ని

రేవంత్‌పై బండి సంజయ్ ఫైర్.. దేవుళ్లను కూడా విభజిస్తారా?

మొదటిపేజీ తరువాయి - రాజకీయాల కోసం దేవుళ్లను కూడా విభజించే నీచమైన ప్రయత్నం చేస్తోందని ఆయన ఆరోపించారు. రాముడు, శివుడి మధ్య రాజకీయ విభజన రేఖలు గీస్తూ, ఉత్తర, దక్షిణ భారత దేవుళ్లుగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో దుయ్యబట్టారు. “కులాలు, ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టిన కాంగ్రెస్ పార్టీ, ఇప్పుడు దేవుళ్ల మధ్య కూడా విభేదాలు సృష్టిస్తూ కొత్త హాలాహలాన్ని తయారు చేస్తోంది” అని బండి సంజయ్ విమర్శించారు. దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ, దక్షిణ అయోధ్యగా పిలవబడే భద్రాచలం ఉన్న తెలంగాణకు ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డికి ఈ విషయం తెలియదా అని ప్రశ్నించారు. “మీరు ప్రాతినిధ్యం వహిస్తున్న మహబూబ్‌నగర్‌లోనే హరిహర క్షేత్రంగా ప్రసిద్ధి చెందిన మన్యంకొండ ఉంది. శివుడు, విష్ణువుల ఐక్యతకు ప్రతీక అయిన ఆ క్షేత్రం గురించి మీకు తెలియదా?” అని నిలదీశారు. ప్రధాని నరేంద్ర మోదీ కాశీ విశ్వనాథుడైన శివుడికి ప్రాతినిధ్యం వహిస్తున్నారని, వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని దర్శించుకున్న మొట్టమొదటి ప్రధాని కూడా ఆయనేనని బండి సంజయ్ గుర్తుచేశారు. “ఎన్నికల సమయంలో దేవుళ్లపై ప్రమాణాలు చేసి ఓట్లు అడిగిన మీరు, ఇప్పుడు అదే ప్రజలను విభజించడానికి దేవుళ్లకు కులం, ప్రాంతం అంటగడుతున్నారు. శివుడి హృదయంలో విష్ణువు, విష్ణువు హృదయంలో శివుడు ఉంటారనేదే సనాతన ధర్మం” అని పేర్కొన్నారు. కాంగ్రెస్ విభజన రాజకీయాలను హిందువులు గమనించాలని, బీజేపీ నేతలు 'హర్ హర్ మహాదేవ్' అనరని చేస్తున్న ఆరోపణల్లో నిజం లేదని, ప్రధాని మోదీ స్వయంగా ఆ నినాదం చేస్తారని స్పష్టం చేశారు.

ఇప్పుడు గుజరాత్ వర్సెస్ దేశం: రేవంత్ రెడ్డి

మొదటిపేజీ తరువాయి - ప్రభుత్వంపై, ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై సంచలన ఆరోపణలు చేశారు. ప్రస్తుతం దేశంలో ఉత్తర, దక్షిణ భారత్ మధ్య కాకుండా, 'గుజరాత్ వర్సెస్ దేశం' అన్నట్లుగా పరిస్థితులు నెలకొన్నాయని ఆయన తీవ్రంగా విమర్శించారు. అసోంకు చెందిన 'ప్రతిదిన్' దినపత్రిక “భారత్ తదుపరి అధ్యాయం” అనే అంశంపై నిర్వహించిన సదస్సులో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ అభివృద్ధికి కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం ఏమాత్రం సహకరించడం లేదని ఆరోపించారు. రాష్ట్రానికి అత్యంత కీలకమైన రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్‌ఆర్‌ఆర్) టెండర్లకు కేంద్రం ఉద్దేశపూర్వకంగానే అనుమతులు నిలిపివేసిందని మండిపడ్డారు. దేశం నిధులను గుజరాత్‌కు మాత్రమే తరలిస్తున్నారని, అందుకే ఇది గుజరాత్ వర్సెస్ దేశం అనే పోరాటంగా మారిందని ఆయన అభిప్రాయపడ్డారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (సర్) పేరుతో కేంద్ర ప్రభుత్వం పెద్ద కుట్రకు పాల్పడుతోందని రేవంత్ ఆరోపించారు. ఈ ప్రక్రియ ద్వారా పేదలు, ప్రతిపక్ష మద్దతుదారుల ఓట్లను తొలగిస్తున్నారని, ఇప్పటికే దేశవ్యాప్తంగా 13 కోట్ల ఓట్లను తొలగించారని, భవిష్యత్తులో మరిన్ని ఓట్లు తొలగించే ప్రణాళికతో ఉన్నారని విమర్శించారు. దీనికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా 'ఎస్ఐఆర్ గో బ్యాక్' ఉద్యమం రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఎన్నికల కమిషన్‌ను కేంద్రం తన రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటోందని దుయ్యబట్టారు.

రెండుసార్లు కాంగ్రెస్ అభ్యర్థులపై గెలిచా

తన రాజకీయ ప్రస్థానాన్ని గుర్తుచేసుకున్న రేవంత్ రెడ్డి, ఒకప్పుడు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులపై రెండుసార్లు గెలిచానని, అయితే నాటి ప్రభుత్వంతో పోరాడేందుకు ప్రతిపక్షంలో ఉన్న టీడీపీలో చేరానని తెలిపారు. 2014 తర్వాత తెలంగాణలో పోరాటం ప్రధానంగా కేసీఆర్‌కు, తనకు మధ్యనే జరిగిందని, తాను అసెంబ్లీలో కంటే జైలులోనే ఎక్కువ సమయం గడపాల్సి వచ్చిందని వ్యాఖ్యానించారు. 2017లో రాహుల్ గాంధీని కలిసిన తర్వాత కాంగ్రెస్‌లో చేరానని, ఆయనే తన నాయకుడని నిర్ణయించుకున్నానని చెప్పారు. రాహుల్ గాంధీకి వ్యక్తిగత ఎజెండా లేదని, ఆయన దేశ ప్రయోజనాలకే పెద్దపీట వేస్తారని కొనియాడారు. తెలంగాణ రాజకీయాల్లో బీజేపీకి పెద్దగా ప్రాధాన్యం లేదని, రాష్ట్రంలో కాంగ్రెస్‌దే ఏకపక్ష ఆధిపత్యమని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

మైలురాళ్ల కోసం ఆడను

మొదటిపేజీ తరువాయి - వన్డే క్రికెట్‌లో మరో అరుదైన మైలురాయిని అందుకున్నాడు. వెస్టిండీస్‌తో తిరువనంతపురంలో ఆదివారం జరిగిన తొలి వన్డేలో అద్భుత శతకం (139 నాటౌట్) సాధించి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఈ క్రమంలోనే వన్డేల్లో 15,000 పరుగులు పూర్తి చేసుకున్నాడు. దిగ్గజ ఆటగాడు సచిన్ టెండూల్కర్ తర్వాత ఈ ఘనత సాధించిన రెండో భారత ఆటగాడిగా, ప్రపంచంలోనే అత్యంత వేగంగా ఈ మైలురాయిని చేరుకున్న తొలి ఆటగాడిగా రికార్డు సృష్టించాడు. మ్యాచ్ అనంతరం తన రికార్డుపై స్పందించిన కోహ్లీ, మైలురాళ్ల కంటే జట్టు విజయాలే తనకు ముఖ్యమని స్పష్టం చేశాడు. “నా దృష్టి ఇలాంటి మైలురాళ్లపై ఉండదు. జట్టు అవసరాలకు తగ్గట్టు ఆడటంపైనే దృష్టి పెడతాను. ఈ క్రమంలో రికార్డులు వాటంతట అవే వస్తాయి. ఇన్నేళ్లుగా దేశం తరఫున ఆడే అవకాశం లభించడం నా అదృష్టంగా భావిస్తున్నాను” అని తెలిపాడు. ప్రస్తుతం తన కెరీర్‌లో ఈ దశలో ఆటలో సరికొత్త వెర్షన్‌ను ఆవిష్కరించుకోవాలని సవాలుగా తీసుకున్నానని కోహ్లీ చెప్పాడు. “శారీరకంగా ఫిట్‌గా ఉండటం వల్ల మానసికంగా స్వేచ్ఛగా ఆడగలుగుతున్నాను. నా నిలకడకు ఇదే కారణం. ఒక ఫార్మాట్‌కే పరిమితం కావడం వల్ల 2027 ప్రపంచకప్‌పై నా లక్ష్యాలకు మరింత స్పష్టత వచ్చింది” అని వివరించాడు. యువ ఆటగాళ్లు బయటి విషయాలను పట్టించుకోకుండా, ప్రతి మ్యాచ్‌ను చివరి మ్యాచ్‌లా భావించి ఆడాలని సూచించాడు. ఈ మ్యాచ్‌లో కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (110)తో కలిసి కీలక భాగస్వామ్యం నెలకొల్పడంపై కోహ్లీ హర్షం వ్యక్తం చేశాడు. గిల్‌కు ఆటపై సరైన దృక్పథం ఉందని, అందుకే అతను జట్టుకు నాయకత్వం వహిస్తున్నాడని ప్రశంసించాడు.

నిజం దృష్టి తెలుగు న్యూస్
మంగళవారం 29-09-2026

ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలి

పీజీఆర్ఎస్ లో అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి

మనసు పెట్టి అర్జీలను పరిష్కరించాలని హితవు

పార్వతీపురం, సెప్టెంబర్ 28 నిజం న్యూస్: ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని, పీజీఆర్ఎస్ ద్వారా అందిన ప్రతి వినతిని క్షుణ్ణంగా పరిశీలించి, నిర్ణీత గడువులోగా పరిష్కారం చూపేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో జేసీ ఆర్.వైశాలి,ఎస్డీసీ ధర్మారావు, డిఆర్డిఏ పీడీ సీహెచ్. ప్రభావతితో కలసి కలెక్టర్ ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ప్రజలు సమర్పించిన వినతులను సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి, మనసు పెట్టి సకాలంలో పరిష్కరించాలని ఆదేశించారు. కాగా వివిధ శాఖలకు చెందిన అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్ స్వీకరించిన వినతులలో కొన్ని ఇలా..

పార్వతీపురం మండలం చినబొండపల్లిలోని ఆర్.సి.ఎం.చర్చి శిథిలావస్థకు చేరుకున్నందున, పున:నిర్మాణం కొరకు నిధులు మంజూరుచేయాలని కె.సత్యం వినతి పత్రం అందించారు. మున్సిపాలిటీ అనుమతి లేకుండా ఇల్లు నిర్మిస్తున్నారని వారిపై తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ పార్వతీపురం మండలం ఎస్.ఎం.ఎం నగర్ కాలనీకి చెందిన ఎం.రజిని ఫిర్యాదు చేశారు. అంత్యోదయ రేషన్ కార్డులను మంజూరు చేయాలని జియ్యమ్మవలస మండలం బసంగి గ్రామానికి చెందిన పి. వరహాలు, నీచుకవలస గ్రామానికి చెందిన జి.గౌతమి దరఖాస్తులను అందజేశారు. గుండెలో రంధ్రాలు ఉన్న తన కుమారునికి ఆపరేషన్ నిమిత్తం ప్రభుత్వం తరపున ఆర్థిక సాయం అందించాలని కురుపాం మండలం శివన్నపేట గ్రామానికి చెందిన కె.త్రివేణి కోరారు.

రెవెన్యూ దరఖాస్తులు

గరుగుబిల్లి మండలం చిలకాం రెవెన్యూ పరిధిలో కరివలస గ్రామానికి ఆనుకుని పట్టావని చెరువు సర్వే నెంబర్ 77లో 16 ఎకరాల్లో 5 ఎకరాలు మాత్రమే చెరువుగా ఉందని, మిగిలిన 11 ఎకరాలు ఆక్రమణకు గురవుతున్నాయని, కావున బాధ్యులపై తగిన చర్యలు తీసుకొని చెరువుని పూర్తి స్థాయిలో పునరుద్ధించాలని గ్రామ ప్రజలు కోరుతూ దరఖాస్తు సమర్పించారు. సీతానగరం మండలం గాదెలవలస గ్రామ రెవెన్యూ పరిధిలో తోటపల్లి కుడి కాలువకు సంబంధించిన భూములు ఆక్రమణకు గురయ్యాయని, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు బి.రామకృష్ణమూర్తి దరఖాస్తు అందజేశారు. సీతానగరం మండలం తామరకండి రెవెన్యూలో సర్వేనెంబర్ 159/27 లో 0.277,159/28ఎ లో 0.64 జిరాయితీ భూమి కలదని రెవెన్యూ రికార్డుల్లో 1బి లో ఎం.18 సెంట్లు భూమిని చూపిస్తుందని, జిరాయితీ భూమి ఎం.80 సెంట్లు కి 1బి మంజూరు

ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలి

పీజీఆర్ఎస్ లో అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి

మనసు పెట్టి అర్జీలను పరిష్కరించాలని హితవు

పార్వతీపురం, సెప్టెంబర్ 28 నిజం న్యూస్: ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని, పీజీఆర్ఎస్ ద్వారా అందిన ప్రతి వినతిని క్షుణ్ణంగా పరిశీలించి, నిర్ణీత గడువులోగా పరిష్కారం చూపేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో జేసీ ఆర్.వైశాలి,ఎస్డీసీ ధర్మారావు, డిఆర్డిఏ పీడీ సీహెచ్. ప్రభావతితో కలసి కలెక్టర్ ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ప్రజలు సమర్పించిన వినతులను సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి, మనసు పెట్టి సకాలంలో పరిష్కరించాలని ఆదేశించారు. కాగా వివిధ శాఖలకు చెందిన అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్ స్వీకరించిన వినతులలో కొన్ని ఇలా..

పార్వతీపురం మండలం చినబొండపల్లిలోని ఆర్.సి.ఎం.చర్చి శిథిలావస్థకు చేరుకున్నందున, పున:నిర్మాణం కొరకు నిధులు మంజూరుచేయాలని కె.సత్యం వినతి పత్రం అందించారు. మున్సిపాలిటీ అనుమతి లేకుండా ఇల్లు నిర్మిస్తున్నారని వారిపై తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ పార్వతీపురం మండలం ఎస్.ఎం.ఎం నగర్ కాలనీకి చెందిన ఎం.రజిని ఫిర్యాదు చేశారు. అంత్యోదయ రేషన్ కార్డులను మంజూరు చేయాలని జియ్యమ్మవలస మండలం బసంగి గ్రామానికి చెందిన పి. వరహాలు, నీచుకవలస గ్రామానికి చెందిన జి.గౌతమి దరఖాస్తులను అందజేశారు. గుండెలో రంధ్రాలు ఉన్న తన కుమారునికి ఆపరేషన్ నిమిత్తం ప్రభుత్వం తరపున ఆర్థిక సాయం అందించాలని కురుపాం మండలం శివన్నపేట గ్రామానికి చెందిన కె.త్రివేణి కోరారు.

రెవెన్యూ దరఖాస్తులు

గరుగుబిల్లి మండలం చిలకాం రెవెన్యూ పరిధిలో కరివలస గ్రామానికి ఆనుకుని పట్టావని చెరువు సర్వే నెంబర్ 77లో 16 ఎకరాల్లో 5 ఎకరాలు మాత్రమే చెరువుగా ఉందని, మిగిలిన 11 ఎకరాలు ఆక్రమణకు గురవుతున్నాయని, కావున బాధ్యులపై తగిన చర్యలు తీసుకొని చెరువుని పూర్తి స్థాయిలో పునరుద్ధించాలని గ్రామ ప్రజలు కోరుతూ దరఖాస్తు సమర్పించారు. సీతానగరం మండలం గాదెలవలస గ్రామ రెవెన్యూ పరిధిలో తోటపల్లి కుడి కాలువకు సంబంధించిన భూములు ఆక్రమణకు గురయ్యాయని, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు బి.రామకృష్ణమూర్తి దరఖాస్తు అందజేశారు. సీతానగరం మండలం తామరకండి రెవెన్యూలో సర్వేనెంబర్ 159/27 లో 0.277,159/28ఎ లో 0.64 జిరాయితీ భూమి కలదని రెవెన్యూ రికార్డుల్లో 1బి లో ఎం.18 సెంట్లు భూమిని చూపిస్తుందని, జిరాయితీ భూమి ఎం.80 సెంట్లు కి 1బి మంజూరు చేయవలసిందిగా కోరారు.

అక్రమంగా రామన్నపేటలో వాటర్ ప్లాంట్లు

వివిధ శాఖల నుండి ఎన్ఓసీ ఉన్నాయా

ఉమ్మడి నల్లగొండ జిల్లా నిజం న్యూస్,సెప్టెంబర్ 28: రామన్నపేట మండల కేంద్రం పరిధిలో వాటర్ ప్లాంట్ల ఎలాంటి అనుమతులు లేకుండా,అక్రమంగా వాటర్ ప్లాంట్లు నెలకొల్పి, ప్రజల ఆరోగ్యంతో వ్యాపారం చేస్తున్నారనే విమర్శలు.నిబంధనలు పట్టించుకోని యజమానులు ఒక వాటర్ ప్లాంట్ నడపాలంటే బీఐఎస్ సర్టిఫికేషన్, ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్స్, పంచాయతీ / ట్రేడ్ లైసెన్స్, గ్రౌండ్ వాటర్ డిపార్ట్మెంట్ అనుమతి, మెడికల్ & హెల్త్ శాఖ అనుమతులు తప్పనిసరి. కానీ రామన్నపేటలో చాలా ప్లాంట్లకు ఇవేవీ లేవని తెలుస్తోంది.ల్యాబ్ టెస్టులు లేవు, మినరల్స్ మాయం..తాగే నీటిలో విటమిన్స్, మినరల్స్, ఐరన్, కాపర్, టీడీఎస్ లెవల్స్ సరైన పద్ధతిలో ఉన్నాయా లేదా అనేది ప్రతి నెలా ల్యాబరేటరీలో వాటర్ శాంపిల్ చెకప్ చేయించాలి.కానీ ఏ ప్లాంట్ నిర్వాహకుడు రెగ్యులర్ గా ల్యాబ్ రిపోర్టులు చేయించడం లేదు.సింటెక్స్ కేన్లను సరిగ్గా శుభ్రం చేయకుండా, ఒకే కేన్ ను నెలల తరబడి వాడుతూ ప్రజలకు సరఫరా చేస్తున్నారు. ఆర్ఓ ప్లాంట్ ఫిల్టర్లు మార్చకుండా, కేవలం బోరు నీటినే నేరుగా కేన్లలో నింపి అమ్ముతున్నారనే ఆరోపణలు ఉన్నాయి.దీని వల్ల ప్రజలు కిడ్నీ సమస్యలు, కడుపు నొప్పి, టైఫాయిడ్ వంటి అనారోగ్య సమస్యల బారిన పడుతున్నారు.డబ్బుల దందా:రూ. 5 కే లభించే 20 లీటర్ల మంచినీటి కేన్ ను రూ. 15 నుండి రూ. 20 వరకు అమ్ముతూ, నాణ్యత లేని నీటిని అంటగడుతూ నెలకు లక్షల్లో దండుకుంటున్నారని ఆరోపణలు ఉన్నాయి.సంబంధిత అధికారులు వెంటనే స్పందించి, రామన్నపేట మండలంలో ఉన్న అన్ని వాటర్ ప్లాంట్లను తనిఖీ చేసి, ల్యాబ్ శాంపిల్స్ సేకరించి, నిబంధనలు పాటించని ప్లాంట్లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, అక్రమ ప్లాంట్లను సీజ్ చేయాలని ప్రజలు కోరుతున్నారు. అన్ని వాటర్ ప్లాంట్ల వద్ద ఐఎస్ఐ మార్క్, ఎఫ్ఎస్ఎస్ఏఐ నంబర్, ల్యాబ్ టెస్ట్ రిపోర్ట్, టీడీఎస్ విలువ బోర్డుపై వినియోగదారులకు కనబడేటట్టు ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.వాటర్ ప్లాంట్ పై ఎక్కడ ఫిర్యాదు చేయాలి.జిల్లా స్థాయి అధికారిక సంస్థలు యాదాద్రి భువనగిరి జిల్లాకు ప్రస్తుతం జిల్లా వినియోగదారుల కమిషన్ నల్గొండలో ఉంది. నల్గొండ జిల్లా కమిషన్ పరిధిలో - నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి జిల్లాలు వస్తాయి.జిల్లా వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్, నల్గొండ జాతీయ వినియోగదారుల హెల్ప్ లైన్:1800-11-4000

పేదవాడి ఆకలి తీర్చడమే ప్రభుత్వ ధ్యేయం: మంత్రి సంధ్యారాణి

రూ. 5లకే కడుపు నిండా భోజనం: సాలూరులో అన్న క్యాంటీన్ ప్రారంభం

పేదలకు కొండంత అండ.. సాలూరులో అందుబాటులోకి 'అన్న క్యాంటీన్'

ఆకలికి కులమతాలు ఉండవు": సాలూరు అన్న క్యాంటీన్ ప్రారంభోత్సవంలో మంత్రి సంధ్యారాణి

సాలూరు, సెప్టెంబర్ 28 నిజం న్యూస్: పేదవాడి ఆకలి తీర్చడమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి తెలిపారు. పార్వతీపురం జిల్లా సాలూరు తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన "అన్న క్యాంటీన్"ను మంత్రి గురువారం అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి సంధ్యారాణి మాట్లాడుతూ... దివంగత నేత ఎన్టీఆర్ ఆశయమైన "కూడు, గూడు, గుడ్డ" స్ఫూర్తితో, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ఈ పథకాన్ని పునఃప్రారంభించినట్లు తెలిపారు. ఈ రోజుల్లో బయట హోటల్‌కు వెళ్తే కనీసం రూ.100 నుండి రూ.120 వరకు ఖర్చవుతుందని, రోజువారీ కూలీలు, ఆటో డ్రైవర్లు, రోడ్డు పక్కన వ్యాపారం చేసుకునే పేదలు ప్రతిరోజూ అంత మొత్తం వెచ్చించలేరని పేర్కొన్నారు. కేవలం రూ. 5 లకే ఇంట్లో వండుకున్న విధంగానే ఎంతో పరిశుభ్రంగా, నాణ్యమైన వేడి వేడి అన్నం, పప్పు, కూర, సాంబార్, పెరుగులతో కూడిన కడుపు నిండా భోజనాన్ని ఇక్కడ అందిస్తున్నామని చెప్పారు. ఆకలితో ఉన్న వ్యక్తికి కులం, మతం, రాజకీయ పార్టీలు ఉండవని... "ఆకలి రుచి ఎరగదు, నిద్ర సుఖమెరగదు" అన్న పెద్దల మాటలను గుర్తుచేశారు. "సమాజమే దేవాలయం - ప్రజలే దేవుళ్లు" అన్న ఎన్టీఆర్ మాటలను నిజం చేస్తూ ఏ పేదవాడు ఆకలితో నిద్రపోకూడదనే సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తుందని, అన్న క్యాంటీన్ తలుపులు అందరికీ ఎల్లప్పుడూ తెరిచే ఉంటాయని ఆమె స్పష్టం చేశారు.

అనధికార నిర్మాణాలపై సీఎంసీ ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలు ముమ్మరం



నిజం న్యూస్ సైబరాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 28: సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) పరిధిలో అనధికార నిర్మాణాలను గుర్తించి, భవన నిర్మాణ నిబంధనల అమలును నిర్ధారించేందుకు మూడు జోన్లలో సీఎంసీ బృందాలు క్షేత్రస్థాయిలో తనిఖీలు మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలను కొనసాగించాయి. నేటి ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యల్లో భాగంగా 16 అనధికార నిర్మాణాలను కూల్చివేయగా, 3 నోటీసులు జారీ చేసి, 1 అనధికార నిర్మాణాన్ని సీజ్ చేశారు. జోన్‌ల వారీగా చేపట్టిన కూల్చివేతల వివరాలు:

సెరిలింగంపల్లి జోన్: 6
కూకట్‌పల్లి జోన్: 4
కుత్బుల్లాపూర్ జోన్: 6

మూడు జోన్లలోనూ అనధికార నిర్మాణాల గుర్తింపు నుంచి తదుపరి చర్యల వరకు క్షేత్రస్థాయిలో ఎన్‌ఫోర్స్‌మెంట్ ప్రక్రియ కొనసాగుతోంది. గుర్తించిన ప్రతి కేసును నిర్దేశిత విధానం మరియు అమల్లో ఉన్న భవన నిర్మాణ నిబంధనల ప్రకారం అవసరమైన తదుపరి చర్యలకు తీసుకెళ్తున్నారు. గుర్తించిన ప్రతి అనధికార నిర్మాణంపై నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తూ, నిబంధనల ప్రకారం తగిన చర్యలు సకాలంలో చేపట్టాలని సీఎంసీ కమిషనర్ సంబంధిత ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలను ఆదేశించారు. అనధికార నిర్మాణాలను నియంత్రించేందుకు మూడు జోన్లలో సమన్వయంతో తనిఖీలు, ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలు కొనసాగుతున్నాయి. నగరంలో భవన నిర్మాణ నిబంధనల అమలు, క్రమబద్ధమైన పట్టణ అభివృద్ధిని నిర్ధారించే లక్ష్యంతో సీఎంసీ తనిఖీలు మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలను నిరంతరం కొనసాగిస్తోంది. జారీ చేసిన వారు సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

సోమవారం ప్రజావాణి: ప్రజలతో నేరుగా మమేకమైన సీఎంసీ కమిషనర్

నిజం న్యూస్ సైబరాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 28 సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) ఆధ్వర్యంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎంసీ కమిషనర్ ప్రజలతో నేరుగా మాట్లాడి, వారి సమస్యలు, ఫిర్యాదులను విని, సంబంధిత శాఖల అధిపతులతో కలిసి వాటిపై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 49 ఫిర్యాదులు అందాయి. శాఖల వారీగా అందిన ఫిర్యాదుల వివరాలు:

టౌన్ ప్లానింగ్: 44
ఇంజినీరింగ్: 2
అర్బన్ బయోడైవర్సిటీ: 2
రెవెన్యూ (ప్రాపర్టీ ట్యాక్స్): 1

ప్రజల నుంచి అందిన ప్రతి ఫిర్యాదును సంబంధిత అధికారుల సమక్షంలో కమిషనర్ పరిశీలించారు. ప్రతి సమస్యను క్షుణ్ణంగా పరిశీలించి, అవసరమైన చర్యలను నిర్దేశిత గడువులో చేపట్టాలని సంబంధిత శాఖల అధిపతులను ఆదేశించారు. ప్రజావాణి ద్వారా అందిన ప్రతి ఫిర్యాదుకు ప్రత్యేక గ్రీవెన్స్ ఐడీ మరియు ట్రాకింగ్ లింక్ కేటాయించబడుతుంది. దీని ద్వారా ప్రజలు తమ ఫిర్యాదు స్థితిని, దానిపై తీసుకుంటున్న చర్యల పురోగతిని తెలుసుకునే అవకాశం ఉంటుంది. ప్రజల సమస్యలను సకాలంలో పరిష్కరించేందుకు శాఖల మధ్య సమన్వయంతో పనిచేయాలని, ప్రతి ఫిర్యాదును బాధ్యతగా పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని కమిషనర్ అధికారులకు సూచించారు. ప్రజలకు స్పందించే, పారదర్శకమైన మరియు సమర్థవంతమైన పౌర సేవలను అందించడంపై సీఎంసీ ప్రత్యేక దృష్టి సారిస్తోంది.

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన జిల్లా ఎస్పీ

ఉమ్మడి నల్లగొండ జిల్లా నిజాం న్యూస్ సెప్టెంబర్ 28: యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శ్రీ అక్షాన్ష్ యాదవ్ ఐపీఎస్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను ఎస్పీకి నేరుగా వివరించారు. ప్రజలు అందించిన అర్జీలను ఎస్పీ క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రతి ఫిర్యాదును చట్టపరిధిలో, నిష్పక్షపాతంగా, పారదర్శకంగా పరిశీలించి పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ప్రజలకు పోలీస్ శాఖపై నమ్మకం కలిగేలా వారి సమస్యలపై త్వరితగతిన స్పందించాలని తెలిపారు. ప్రజలు తమ సమస్యలను పోలీస్ అధికారుల దృష్టికి తీసుకువచ్చేందుకు ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుంది.అని జిల్లా ఎస్పీ శ్రీ అక్షాన్ష్ యాదవ్ ఐపీఎస్ తెలిపారు.

జలవాయు వీహార్ కాలనీ సమస్యలపై జోనల్ కమిషనర్ సమీక్ష

నిజం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 28: కూకట్పల్లి జోన్ పరిధిలోని భాగ్యనగర్ వార్డు 244 లో జోనల్ కమిషనర్ సోమవారం పర్యటించారు."వన్ వార్డు-ఎవిరీ డే"కార్యక్రమంలో భాగంగా జలవాయు విహార్ కాలనీకి చెందిన రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు గతంలో కమిషనర్ మేడం పర్యటన సందర్భంగా తెలియజేసిన సమస్యల ప్రస్తుత పరిస్థితిపై అధికారులు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఇప్పటికే మంజూరైన పనులు, ప్రారంభించాల్సిన అభివృద్ధి పనుల వివరాలను అధికారులు జోనల్ కమిషనర్ కు వివరించారు. అలాగే కాలనీ ప్రజలు, ప్రతినిధులు తెలియజేసిన ఇతర సమస్యలను కూడా నమోదు చేసుకుని వాటిని నిర్ణీత సమయంలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

TG/TEL/25/A3731
నిజం
దృష్టి తెలుగు న్యూస్
మంగళవారం 29-09-2026

పాత్రికేయుల ప్రయోజనాలను పరిరక్షించడమే ఇండియన్ జర్నలిస్ట్ అసోసియేషన్ లక్ష్యం

ఇండియన్ జర్నలిస్ట్ అసోసియేషన్ 18వ వార్షికోత్సవం సందర్భంగా, పర్యావరణాన్ని మరియు పాత్రికేయుల ప్రయోజనాలను పరిరక్షించడానికి మొక్కలు నాటి ప్రతిజ్ఞ చేశారు. మెహదావల్, సంత్ కబీర్ నగర్, ఉత్తర ప్రదేశ్: భారత నాడు: ఉత్తర ప్రదేశ్‌లోని సంత్ కబీర్ నగర్ యూనిట్, ఇండియన్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, మెహదావల్‌లోని డాక్ బంగ్లాలో మొక్కలు నాటి, కేక్ కట్ చేసి సంస్థ 18వ వార్షికోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాత్రికేయులు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ సందేశాన్ని వ్యాప్తి చేశారు మరియు పాత్రికేయుల గౌరవం, భద్రత, ఆత్మగౌరవం, హక్కులను పరిరక్షించేందుకు తమ పోరాటాన్ని కొనసాగిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయ రంగం ఎదుర్కొంటున్న ప్రస్తుత సవాళ్లు, పాత్రికేయుల భద్రత, సంస్థ బలం, సమాజం మరియు దేశం పట్ల పాత్రికేయుల బాధ్యతలపై విశాలంగా

చర్చించారు. పాత్రికేయులు కేవలం వార్తలను అందించే మాధ్యమం మాత్రమే కాదని, ప్రజాస్వామ్యానికి అప్రమత్తమైన సంరక్షకులుగా ప్రజా సమస్యలను ప్రభుత్వం మరియు పరిపాలన దృష్టికి తీసుకురావడంలో, ప్రజలలో చైతన్యం కలిగించడంలో కూడా కీలక పాత్ర పోషిస్తారని వక్తలు నొక్కి చెప్పారు. జాతీయ అధ్యక్షుడు సిరాజ్ అహ్మద్ ఖురేషి తన ప్రసంగంలో, పత్రికారంగం ప్రజాస్వామ్యానికి బలమైన పునాది అని పేర్కొన్నారు. పాత్రికేయుల గౌరవం, భద్రత, హక్కులను పరిరక్షించడానికి ఈ సంస్థ అవిశ్రాంతంగా పోరాడుతూనే ఉంటుందని ఆయన తెలిపారు. పాత్రికేయులు ఏకం చేయడం, వారికి తమ హక్కులపై అవగాహన కల్పించడం, పత్రికారంగ విలువలను పరిరక్షించడం ఇండియన్ జర్నలిస్ట్ అసోసియేషన్ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. పాత్రికేయుల ప్రయోజనాలను పరిరక్షించడానికి ఈ సంస్థ యొక్క 18 ఏళ్ల ప్రయాణం పోరాటం, సంస్థాగత ఐక్యత, నిరంతర ప్రయత్నాలతో కూడుకున్నదని ఆయన తెలిపారు. నిష్పక్షపాత, నిర్భయ పాత్రికేయాన్ని బలోపేతం చేస్తూ, పరస్పర ఐక్యతను, సోదరభావాన్ని కాపాడుకోవాలని ఆయన పాత్రికేయులందరికీ పిలుపునిచ్చారు. జాతీయ ప్రధాన కార్యదర్శి గిరిరాజ్ సింగ్ మాట్లాడుతూ, పాత్రికేయుల ఐక్యతే వారి గొప్ప బలం అని పేర్కొన్నారు. పాత్రికేయులు తమ హక్కులతో పాటు విధుల పట్ల కూడా అప్రమత్తంగా ఉండాలని ఆయన నొక్కి చెప్పారు. గ్రామ స్థాయి నుండి జాతీయ స్థాయి వరకు సంస్థను బలోపేతం చేయాల్సిన అవసరాన్ని, సంస్థ ద్వారా ప్రతి పాత్రికేయుడి సమస్యలను లేవనెత్తాల్సిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు. పర్యావరణ పరిరక్షణ నేడు యావత్ సమాజ బాధ్యత అని పూర్వాంచల్ రాష్ట్ర పరిషత్ సభ్యులు డాక్టర్ జిపిన్ ప్రసాద్ యాదవ్ అన్నారు. చెట్లు నాటడం అనేది ప్రకృతి పట్ల బాధ్యత మాత్రమే కాదని, భవిష్యత్ తరాల సురక్షిత భవిష్యత్తుకు పునాది అని ఆయన అన్నారు. పర్యావరణ, సామాజిక సమస్యలకు సంబంధించిన విషయాలను వెలుగులోకి తీసుకురావాలని ఆయన పాత్రికేయులను కోరారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన జిల్లా అధ్యక్షుడు, న్యాయవాది సూర్య ప్రకాష్ పాండే, పాత్రికేయుల ప్రయోజనాల కోసం సంత్ కబీర్ నగర్ విభాగం పూర్తి నిబద్ధతతో పనిచేస్తుందని తెలిపారు. పాత్రికేయుల సమస్యలను వ్యవస్థీకృత పద్ధతిలో లేవనెత్తడమే కాకుండా, సామాజిక సంక్షేమ కార్యక్రమాలలో కూడా ఈ సంస్థ చురుకైన పాత్ర పోషిస్తుందని ఆయన పేర్కొన్నారు. హాజరైన పాత్రికేయులందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ, సంస్థ ఐక్యతను మరింత బలోపేతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. పాత్రికేయంలో నిష్పక్షపాతం, నిర్భయత్వం, బాధ్యత అనేవి అత్యంత ముఖ్యమైనవని జిల్లా ఉపాధ్యక్షుడు బీరేంద్ర మణి త్రిపాఠి పేర్కొన్నారు. ఎలాంటి ఒత్తిళ్లకు లొంగకుండా పాత్రికేయులు ప్రజా ప్రయోజనాలకు సంబంధించిన విషయాలను వెలుగులోకి తీసుకురావాలని ఆయన నొక్కి చెప్పారు. ప్రతి కార్యనిర్వాహకుడు, సభ్యుడు ఒకరితో ఒకరు సమన్వయంతో చురుకైన పాత్ర పోషించినప్పుడే సంస్థ బలోపేతం అవుతుందని జిల్లా ప్రధాన కార్యదర్శి వికాస్ అగ్రహరి పేర్కొన్నారు. పాత్రికేయుల సమస్యలను పరిష్కరించడానికి సంస్థాగత స్థాయిలో నిరంతర ప్రయత్నాలు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. పాత్రికేయుల ప్రయోజనాలను కాపాడటానికి క్షేత్రస్థాయిలో సంస్థను బలోపేతం చేయడం అత్యవసరం అని జిల్లా కార్యదర్శి రాజ్ కపూర్ గౌతమ్ పేర్కొన్నారు. సంస్థ కార్యక్రమాలలో పాత్రికేయులందరూ చురుకుగా పాల్గొనాలని ఆయన కోరారు. ప్రభుత్వానికి, పరిపాలనకు సమాజపు గొంతును వినిపించడంలో పాత్రికేయులు కీలక పాత్ర పోషిస్తారని జిల్లా కార్యదర్శి వాసుదేవ్ యాదవ్ అన్నారు. అందువల్ల, ప్రజాస్వామ్య వ్యవస్థకు పాత్రికేయుల భద్రత, గౌరవం కల్పించడం అత్యవసరం. సమాజంలో చైతన్యం కలిగించడానికి పాత్రికేయత్వం ఒక శక్తివంతమైన మాధ్యమమని జిల్లా పరిషత్ సభ్యుడు అజయ్ కుమార్ పేర్కొన్నారు. సంస్థ ద్వారా పాత్రికేయుల ప్రయోజనాల కోసం నిరంతరం కృషి చేస్తానని ఆయన తన సంకల్పాన్ని వ్యక్తం చేశారు. పాత్రికేయులు తమ విభేదాలను పక్కనపెట్టి, పాత్రికేయుల ప్రయోజనాల కోసం కలిసి పనిచేయాలని జిల్లా పరిషత్ సభ్యుడు మహమ్మద్ అనాస్ అన్నారు. సంస్థాగత ఐక్యత ద్వారా మాత్రమే పాత్రికేయుల గొంతును బలోపేతం చేయగలమని ఆయన తెలిపారు. జర్నలిజాన్ని ప్రజా సేవతో అనుసంధానించి సామాజిక సమస్యలను వెలుగులోకి తీసుకురావడం ప్రస్తుత అవసరమని జిల్లా పరిషత్ సభ్యుడు ప్రేమ్ కుమార్ అన్నారు. జర్నలిజం యొక్క విలువలు, నిష్పక్షపాత వైఖరి, బాధ్యతలు అర్థం చేసుకుని కొత్త తరం పాత్రికేయులు ముందుకు సాగాలని తహసీల్ మీడియా ఇన్‌చార్జ్ అనుజ్ యాదవ్ అన్నారు. పర్యావరణ పరిరక్షణ, పాత్రికేయుల ప్రయోజనాలు రెండూ ముఖ్యమైన సామాజిక బాధ్యతలేనని తహసీల్ కార్యదర్శి డి.కె. రోషన్ అన్నారు. మొక్కల పెంపకం కార్యక్రమాన్ని కొనసాగించాల్సిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు. పాత్రికేయులు తమ హక్కుల గురించి తెలుసుకోవడంతో పాటు సామాజిక బాధ్యతలను కూడా నెరవేర్చాలని మెహదావల్ బ్లాక్ ప్రెసిడెంట్ గోవింద్ బల్లభ్ పాండే అన్నారు. పాత్రికేయులు ఆత్మపరిశీలన చేసుకుని, నూతనోత్సాహంతో ముందుకు సాగడానికి సంస్థ 18వ వార్షికోత్సవం ఒక అవకాశమని ప్రదీప్ కుమార్ మిశ్రా అన్నారు. పాత్రికేయుల ఐక్యతను బలోపేతం చేయాల్సిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు. పాత్రికేయుల సమస్యలు, హక్కుల విషయంలో సంస్థ గళం బలంగా వినిపించాలని దినేష్ చౌరాసియా అన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం మరిన్ని చెట్లు నాటాలని పాత్రికేయులకు ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో, హాజరైన పాత్రికేయులు మొక్కలు నాటి, పర్యావరణ పరిరక్షణ, పాత్రికేయుల ఐక్యత, గౌరవం, భద్రత, ఆత్మగౌరవం మరియు హక్కుల కోసం తమ పోరాటాన్ని కొనసాగిస్తామని సామూహిక ప్రతిజ్ఞ చేశారు.

మీరు సూపరండి బాబూ.. 40 ఏళ్ల డాక్టర్.. 20 ఏళ్ల కుర్రాడిలా మారిపోయారు.. ఎలానో తెలుసా..

40 ఏళ్ల డాక్టర్.. 20 ఏళ్ల కుర్రాడిలా మారిపోయారు. లండన్ చెందిన ఆ డాక్టర్ మూడు కీలక సప్లిమెంట్ల సీక్రెట్‌ను రివీల్ చేసి హాట్‌టాపిక్ అయ్యారు. ఇంతకీ.. ఎవరా డాక్టర్?... కుర్రాడిలా మారిపోయేలా చేసిన ఆ మూడు కీలక సప్లిమెంట్లు ఏంటి?... డాక్టర్ ఏం చెప్పారు.. ఈ వివరాలను ఈ కథనంలో తెలుసుకోండి.. సాధారణంగా 41 ఏళ్లు వచ్చేసరికి చాలామంది మధ్య వయస్సుతో అలసటకు గురవుతుంటారు. కానీ.. ఇదిగో ఈ ఫొటోలోని మహమ్మద్ ఇనాయత్ అనే లండన్‌కు చెందిన ఓ ప్రైమరీ కేర్ డాక్టర్ మాత్రం అలాంటి అంచనాలను తారుమారు చేశారు. ప్రత్యేకమైన ఆహారం తీసుకుంటూ తన వయస్సును 24 ఏళ్లుగా మార్చుకుని ఆశ్చర్యానికి గురిచేస్తున్నారు. అతని ఒరిజినల్ ఏజ్ 41 ఏళ్లు కాగా.. దానిని 17 ఏళ్లు తగ్గించుకుని యంగ్ డైనమిక్‌గా ప్రచారంలోకి వచ్చారు. అయితే.. ఈ మార్పులకు కారణం మాత్రం తాను తీసుకునే ఆహారమేనంటూ ఫుడ్ సీక్రెట్‌ను రివీల్ చేశారు డాక్టర్ ఇనాయత్. కేవలం ఫుడ్‌తోపాటు.. రోజువారీ ఆరోగ్య పర్యవేక్షణ, వ్యక్తిగత జీవనశైలిలోనే మార్పులు చేసుకున్నట్టు తెలిపారు. డాక్టర్ ఇనాయత్ తన శరీరాన్ని ఏడేళ్లుగా ఒక డేటా ల్యాబ్‌గా మార్చుకున్నారు. ప్రత్యేక ఆహారం తీసుకోవడంతోపాటు.. నిద్రపోవడం, మేల్కొవడం లాంటి రోజువారీ కార్యకలాపాల కోసం ప్రత్యేక ఎలక్ట్రానిక్ పరికరాలను ఉపయోగించారు. తరువాత వివిధ రకాల టెస్టుల చేయించుకుంటూ లైఫ్‌ను ట్రాక్ చేసుకుంటూ వచ్చారు. ప్రధానంగా.. ఫోలేట్‌తో కూడిన బీకాంప్లెక్స్, మెగ్నీషియం, ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లను రోజువారీగా వాడినట్లు మహమ్మద్ ఇనాయత్ తెలిపారు. ఆయా సప్లిమెంట్లు ఎందుకు వాడాల్సి వచ్చిందో కూడా వివరించారు. తనకు మిథైలేషన్ జన్యులోపం కారణంగా ఫోలేట్‌తో కూడిన బీకాంప్లెక్స్ వాడినట్లు చెప్పారు. వీటి వినియోగంతో మానసిక స్థితి మెరుగుపడి.. మెదడు ఆరోగ్యం పనిచేస్తుందన్నారు డాక్టర్ ఇనాయత్. అలాగే.. కండరాల నొప్పి.. నిద్రలేమికి విరుగుడుగా మెగ్నీషియం తీసుకున్నట్లు తెలిపారు. ఇక.. గుండెను ఆరోగ్యంగా ఉంచుకునేందుకు గాను ఒమేగా-3ని వినియోగించినట్లు తెలిపారు. మొత్తంగా.. ప్రత్యేక సప్లిమెంట్ల ద్వారా 17ఏళ్ల ఏజ్‌ను తగ్గించుకున్న లండన్ డాక్టర్ ఇనాయత్ నేచర్ ఏజింగ్ అధ్యయనం ఆసక్తి రేపుతోంది. ఇనాయత్ లండన్‌లోని లాంగ్జేవ్ క్లినిక్ వ్యవస్థాపకుడుగా.. అలాగే.. ప్రాథమిక సంరక్షణ వైద్యుడిగా.. సేవలందిస్తున్నారు.

ఈ తప్పులు చేస్తున్నారా..? అయితే, మీ ఎముకలు గుల్లయినట్లే.. ఇక మున్ముందు కష్టమే..

ఎముకలను జాగ్రత్తగా చూసుకోవడం చాలా ముఖ్యం.. ఎముకలు బలహీనంగా ఉన్నప్పుడు, అనేక వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది. చిన్న చిన్న అలవాట్లు మీ ఎముకలను బలహీనంగా మారుస్తాయి.. దీంతోపాటు పలు సమస్యలు కూడా వస్తాయి.. అటువంటి పరిస్థితిలో, ఎముకలు బలహీనంగా మారితే ఎలాంటి లక్షణాలు కనిపిస్తాయి..? మీ ఎముకలను ఎలా బలంగా ఉంచుకోవాలి..? అనే విషయాలను తెలుసుకోండి.. ఎముకలు మన శరీరానికి ముఖ్యమైన ఆధారము.. దృఢంగా ఉండే ఎముకలు శరీరానికి నిర్మాణం, మద్దతు, చలనశీలతను అందిస్తాయి.. శరీరంలోని ఇతర అవయవాలను రక్షిస్తాయి.. అందుకే మన ఆరోగ్యానికి నిజమైన ఆధారం మన ఎముకలే. బలమైన ఎముకలు మనల్ని ఎక్కువ కాలం చురుగ్గా ఆరోగ్యంగా ఉంచుతాయి.. కానీ నేటి బిజీ జీవితం, అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, తప్పుడు అలవాట్ల కారణంగా, ఎముకలు మరింత బలహీనంగా మారుతున్నాయి. అది పెరిగే వరకు మనం సమస్యను విస్మరిస్తాము. అటువంటి పరిస్థితిలో, ఎముక బలహీనతను గుర్తించడం %-% తప్పులను నివారించడం చాలా ముఖ్యం.. ఎముకలు బలహీనపడటానికి గల కారణాలు ఏమిటి..? దాని లక్షణాలు ఏమిటి..? నిపుణులు ఏం చెబుతున్నారు.. ఈ వివరాలను తెలుసుకుందాం.. ఎముకలు బలహీనపడటానికి అనేక కారణాలు ఉండవచ్చునన్నారు ఆరోగ్య నిపుణులు..

ఎముకలు బలహీనంగా మారడానికి కారణాలేమిటి?

సర్వోదయ ఆసుపత్రిలోని ఆర్థోపెడిక్ విభాగానికి చెందిన డాక్టర్ అంచల్ ఉప్పల్ మాట్లాడుతూ.. చాలా మందికి ఆరోగ్యం.. ఇతర అంశాల గురించి తెలుసు.. కానీ ఎముకల గురించి అంతగా పట్టించుకోరు.. చిన్న చిన్న తప్పుల వల్ల ఎముకలు బలహీనపడటం ప్రారంభిస్తాయి. ఎముకలు, కీళ్లలో నిరంతరం నొప్పి ఉంటే, అది అనేక సమస్యలకు సంకేతం కావచ్చు. కాల్షియం విటమిన్ డి లోపం ఎముకలను బలోపేతం చేయడానికి ముఖ్యమైన పోషకాలు కాల్షియం, విటమిన్ డి. మీ ఆహారంలో పాలు, పెరుగు, జున్ను, ఆకుపచ్చ కూరగాయలు, బాదం వంటి ఆహారాలు లేకపోతే, మీ ఎముకలు క్రమంగా బలహీనపడటం ప్రారంభిస్తాయి. సూర్యరశ్మి లేకపోవడం వల్ల విటమిన్ డి లోపం సంభవిస్తుంది. దీని కారణంగా శరీరం కాల్షియంను సరిగ్గా గ్రహించలేకపోతుంది. జంక్ ఫుడ్ కూల్ డ్రింక్స్ ఎక్కువగా తీసుకోవడం ఈ రోజుల్లో పిల్లలు, పెద్దలలో జంక్ ఫుడ్ పట్ల క్రేజ్ బాగా పెరిగింది. శీతల పానీయాలలో ఫాస్పోరిక్ ఆమ్లం ఉంటుంది. ఇది శరీరంలో కాల్షియం లోపానికి కారణమవుతుంది. దీనితో పాటు, అధిక ఉప్పు, ప్రాసెస్ చేసిన ఆహారం కూడా ఎముకలకు శత్రువులుగా మారుతాయి. శారీరక శ్రమ లేకపోవడం ఢిల్లీలోని ఆర్‌ఎంఎల్ హాస్పిటల్‌లోని మెడిసిన్ విభాగానికి చెందిన డాక్టర్ పులిన్ కుమార్ వివరిస్తూ.. రోజంతా కుర్చునే లేదా చాలా తక్కువగా కదిలే వ్యక్తుల ఎముకలు ప్రభావితమవుతాయి. వ్యాయామం చేయడం లేదా నడవడం ద్వారా ఎముకలు బలంగా మారుతాయి. ముఖ్యంగా వెయిట్ లిఫ్టింగ్ వ్యాయామాలు ఎముకలను బలోపేతం చేయడంలో సహాయపడతాయి. సోమరి జీవితాన్ని గడిపే వ్యక్తులకు ఆస్టియోపోరోసిస్ (ఎముకలు బలహీనపడటం) ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. ధూమపానం మద్యపాన వ్యసనం ధూమపానం మద్యం సేవించడం ఊపిరితిత్తులు, కాలేయానికి మాత్రమే కాకుండా, ఎముకలకు కూడా ప్రమాదకరం. ధూమపానం ఎముక కణాలను బలహీనపరుస్తుంది. ఎముక సాంద్రతను తగ్గిస్తుంది. మరోవైపు,

మద్యం శరీరంలోని పోషకాల శోషణను ప్రభావితం చేస్తుంది. వయస్సు హార్మోన్లలో మార్పులు స్త్రీలలో రుతువిరతి తర్వాత ఎముక బలహీనత ఒక సాధారణ సమస్య. వయస్సు పెరిగే కొద్దీ శరీరంలో హార్మోన్ల మార్పులు సంభవిస్తాయి. దీని వలన ఎముకల సాంద్రత తగ్గుతుంది. పురుషులలో కూడా, వయస్సు పెరిగే కొద్దీ ఎముకలు బలహీనపడటం ప్రారంభమవుతుంది. ఎముకలు బలహీనపడటం లక్షణాలు ఏమిటి? ఎటువంటి కారణం లేకుండా కీళ్లలో నొప్పి, వీపు లేదా నడుములో నిరంతరం నొప్పి, ఎత్తు క్రమంగా తగ్గడం, చిన్న గాయాలలో కూడా ఎముకలు విరిగడం, త్వరగా అలసిపోయినట్లు అనిపించడం, శరీరం వంగిపోయినట్లు అనిపించడం వంటివి ఉంటాయని డాక్టర్ అంచల్ ఉప్పల్ తెలిపారు.. ఎముకలను బలోపేతం చేయడానికి మార్గాలు ప్రతిరోజూ కనీసం 15-20 నిమిషాలు ఎండలో కూర్చోండి. కాల్షియం విటమిన్ డి అధికంగా ఉండే ఆహారాన్ని తినండి రోజులో కొద్దిసేపు నడవండి లేదా తేలికపాటి వ్యాయామం చేయండి. ధూమపానం మద్యం నుండి దూరంగా ఉండండి మీ వైద్యుడు సూచించిన విధంగా ఎముక సాంద్రత పరీక్షలను క్రమానుగతంగా చేయించుకోండి.

నల్లగా ఉన్నాయని తీసిపారేయకండి.. సర్వరోగ నివారిణి.. లాభాలు తెలిస్తే అస్సలు వదిలిపెట్టరు..

ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే పిప్పళ్లను సూపర్ ఫుడ్‌గా పేర్కొంటారు.. ఆయుర్వేదంలో పిప్పళ్లను అనేక రోగాలకు దివ్యౌషధంగా ఉపయోగిస్తుంటారు. ఆస్తమా, బ్రోన్కైటిస్, శ్వాసకోశ సమస్యలతో బాధపడేవారిపై పిప్పలి అద్భుతమైన ప్రభావాన్ని చూపుతుంది. ఇది కఫం, శ్లేష్మాన్ని తొలగించడంలో సహాయపడుతుందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. వంటగదిలో మన ఆరోగ్యానికి సంబంధించిన అనేక ఔషధ సుగంధ ద్రవ్యాలు దాగి ఉన్నాయి.. అలాంటి ఒక ఔషధ నిధి పిప్పలి (పిప్పళ్లు).. ఇది ఎన్నో ఆరోగ్య సమస్యలను నివారించడంలో ప్రయోజనకరంగా ఉండే అద్భుతమైన ఆయుర్వేద ఔషధం అని నిపుణులు చెబుతున్నారు. పిప్పలి.. దీన్ని మన తెలుగులో పిప్పళ్లు అని కూడా పిలుస్తారు.. ఇంకా పిప్పళ్లని ఆంగ్లంలో లాంగ్ పెప్పర్ అంటారు.. ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే పిప్పళ్లను సూపర్ ఫుడ్‌గా పేర్కొంటారు.. ఆయుర్వేదంలో పిప్పళ్లను అనేక రోగాలకు దివ్యౌషధంగా ఉపయోగిస్తుంటారు. ఆస్తమా, బ్రోన్కైటిస్, శ్వాసకోశ సమస్యలతో బాధపడేవారిపై పిప్పలి అద్భుతమైన ప్రభావాన్ని చూపుతుంది. ఇది కఫం, శ్లేష్మాన్ని తొలగించడంలో సహాయపడుతుంది. దీనికి శోథ నిరోధక లక్షణాలు ఉన్నందున, ఇది నొప్పి నివారిణిగా పనిచేస్తుంది.. కీళ్ల నొప్పులు, వాపులను తగ్గించడంలో సహాయపడుతుంది. పిప్పళ్లను వరక సంహితలో ఒక ముఖ్యమైన ఔషధంగా వర్ణించారు.. దీనిని అనేక వ్యాధులలో ఉపయోగిస్తారు.

పిప్పలి ప్రయోజనాలు

పిప్పళ్లు దగ్గు, శ్వాసకోశ వ్యాధులు, జీర్ణ సంబంధిత సమస్యలకు ముఖ్యంగా ప్రయోజనకరంగా ఉంటాయి.. సుశ్రుత సంహితలో, దీనిని దహన్ ఉపకర్త అని పిలుస్తారు.. అంటే చర్మ సంబంధిత సమస్యలను తగ్గించడంలో సహాయపడే ఔషధం. వాస్తవానికి, ఇది రక్తాన్ని శుద్ధిచేస్తుంది.. మొటిమలు, మొటిమలు, దురద వంటి సమస్యలను తొలగిస్తుంది.

సుగంధ ద్రవ్యంగా ఉపయోగిస్తారు

ఆయుర్వేదం ప్రకారం.. పిప్పళ్లు.. పైపెరేసి కుటుంబానికి చెందిన పుష్పించే తీగ, దీని పండ్ల కోసం పెంచుతారు. దీనిని సాధారణంగా ఎండబెట్టి సుగంధ ద్రవ్యంగా ఉపయోగిస్తారు. పొడవాటి మిరియాలు దాని దగ్గరి బంధువు పైపర్ నిగ్రమ్ కంటే రుచిగా ఉంటాయి.. కానీ తియ్యగా.. తక్కువ ఘాటుగా ఉంటాయి.. ఇది మనకు నలుపు, ఆకుపచ్చ, తెలుపు మిరియాలను ఇస్తుంది. ఇది జీవక్రియను పెంచడానికి సహాయపడుతుంది.. దాని శోథ నిరోధక లక్షణాల కారణంగా మంటను తగ్గించడంలో కూడా సహాయపడుతుంది.

గర్భిణీ స్త్రీలు దీనిని నివారించాలి..

దీనిని రోగనిరోధక శక్తిని పెంచేది అని కూడా అంటారు. ఇది జీర్ణవ్యవస్థ, శ్వాసకోశ వ్యవస్థను నియంత్రణలో ఉంచుతుంది. దీని స్వభావం వేడిగా ఉంటుంది.. అందుకే గర్భిణీ స్త్రీలు దీనిని నివారించాలని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు.. ఆయుర్వేద ప్రకారం, పిప్పలి ఉబ్బసం, బ్రోన్కైటిస్, శ్వాసకోశ సమస్యలతో బాధపడేవారిపై విశేషమైన ప్రభావాన్ని చూపుతుంది. ఇది కఫం శ్లేష్మం తొలగించడంలో సహాయపడుతుంది.

ఎలా తినాలి?

పిప్పలి జీవక్రియను వేగవంతం చేస్తుంది. ఇది మూత్రపిండాల ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకుంటుంది.. మూత్ర వ్యాధులను కూడా నయం చేస్తుంది. సాధారణంగా, దీనిని చాలా వంటకాల్లో ఉపయోగిస్తారు. 1/4 నుంచి 1/2 టీస్పూన్ తేనె లేదా వేడి నీటితో తీసుకోవడం ప్రయోజనకరంగా ఉంటుంది.. అయితే.. దగ్గు జలుబు సమయంలో మింగడంలో ఇబ్బంది ఉంటే, నీటిలో వేసి మరిగించి త్రాగడం కూడా ప్రయోజనకరంగా ఉంటుందని చెబుతారు. ఇది కూడా సాధ్యం కాకపోతే, వైద్యుని సలహా మేరకు, మీరు దానిని క్యాప్సూల్ టాబ్లెట్ రూపంలో ఉపయోగించవచ్చు.

చేప గుడ్లు తింటున్నారా..? అయితే, మీ శరీరంలో జరిగేది ఇదే..!

నాన్ వెజ్ ప్రియులు చికెన్, మటన్‌తో పాటు చేపలు కూడా ఎక్కువగా తింటూ ఉంటారు. అలాగే, చేపలతో పాటు వాటి గుడ్లను చాలా మంది ఇష్టంగా తింటుంటారు. కానీ, చేప గుడ్లను తరచూ తినడం వల్ల శరీరంలో కలిగే మార్పులు, ఆరోగ్య ప్రయోజనాలేంటో ఎప్పుడైనా ఆలోచించారా..? పోషకాహార నిపుణుల అభిప్రాయం ప్రకారం.. ఈ చేప గుడ్లలో ప్రధానంగా మెగ్నీషియం, ఫాస్ఫరస్, విటమిన్ డి, కాల్షియం వంటి పోషకాలు ఉంటాయి. చేప గుడ్డు తినే అలవాటు కూడా చాలామందిలో ఉంటుంది. ఈ గుడ్లలో పోషకాలు ఉంటాయి. పొటాషియం కలిగి ఉంటుంది. ఇది రక్తపోటును తగ్గిస్తుంది. అయితే లోబీపీతో బాధపడేవారు తీసుకోకూడదని నిపుణులు చెబుతున్నారు. అలాగే, గుండె ఆరోగ్యానికి కూడా చేప గుడ్లు ఎంతో ప్రయోజనకరంగా ఉంటాయంటున్నారు నిపుణులు. తరచూ చేప గుడ్లు తినటం వల్ల గుండె ప్రమాదాలు దరి చేరకుండా తప్పిస్తాయి. ఇందులో ఉండే ఒమేగా 3 ఫ్యాటీ ఆసిడ్స్ మెదడు పనితీరును మెరుగు చేస్తుంది. అంతేకాదు చేప గుడ్ల వల్ల కంటి ఆరోగ్యం కూడా బాగుంటుంది. ఇవి కొన్ని రకాల క్యాన్సర్లకు వ్యతిరేకంగా పోరాడుతాయి. చేప గుడ్లలోశరీరానికి అవసరమైన న్యూట్రిషన్స్, బి 12, డి, ఎ తదితర విటమిన్లు, మినరల్స్, ఒమేగా ఫ్యాటీ యాసిడ్లు ఉంటాయి. మతిమరుపు సమస్య ఉన్నవారు, అల్జీమర్స్ పేషెంట్లు కూడా క్రమం తప్పకుండా చేప గుడ్లను తినటం వల్ల మంచి ఫలితం ఉంటుంది. చేప గుడ్లలో లభించే విటమిన్ ఏ కంటి చూపు మెరుగుపరచడంలో సాయపడుతుంది. చేపలు, వాటి గుడ్లు తినటం వల్ల రక్తంలో హిమోగ్లోబిన్ శాతం పెరిగి రక్తం శుద్ధి చేస్తుంది. రక్తహీనతతో బాధపడే వారికి చేపగుడ్డు బెస్ట్ ఆప్షన్ అంటున్నారు నిపుణులు. రెగ్యులర్‌గా చేప గుడ్డు తింటే బీపీ సమస్య తగ్గుతుంది. చేప గుడ్లలో ఉండే విటమిన్ డి తో ఎముకలు, దంతాలను దృఢంగా మారతాయి. చేప గుడ్డు చర్మ ఆరోగ్యాన్ని సంరక్షిస్తాయి. వీటితో చర్మానికి కావాల్సిన పోషకాలు అందుతాయి. వృద్ధాప్యాన్ని దూరం చేస్తుంది. శరీరానికి అవసరమైన పాళ్లలో అయోడిన్ ఉంటుంది. హార్మోన్ బ్యాలెన్సింగ్, జీర్ణక్రియకు ఇది ఉపయోగపడుతుంది. కండరాల ఎదుగుదలకు చేపగుడ్లు ఉపయోగపడతాయి. రోగ నిరోధక శక్తి పెరుగుతుంది ఈ కారణాలు బెస్ట్ ఇమ్మ్యూనిటీ బూస్టర్.. తరచూ తింటే ఇలాంటి సమస్యలన్నీ తరచూ కలలో పాములు కనిపిస్తున్నాయా..? ఏం జరుగుతుందో తెలిస్తే.. తమసా శాంప్ర..! సర్వ రోగాలకు దివ్యౌషధం ఈ ఆకు.. ప్రయోజనాలు తెలిస్తే.. మరో హనీమూన్ జంట మిస్సింగ్..13 రోజులైనా దొరకని ఆచూకీ.ఏం జరిగిందంటే ఆరోగ్య నిపుణులు, ఇతర అధ్యయనాల ద్వారా అందిన సమాచారం మేరకు ఈ వివరాలు అందిస్తున్నాం.. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. ఏదైనా సందేహాలు,సమస్యలు ఉన్నా వైద్యులను సంప్రదించడమే మంచిదని గమనించగలరు.

ఈ వస్తువులు అప్పుగా అయినా సరే.. ఉచితంగా అయినా సరే అస్సలు తీసుకోకూడదు..! ఎందుకో తెలుసా..?



వాస్తు శాస్త్రం ప్రకారం.. కొన్ని వస్తువులను ఉచితంగా లేదా అప్పుగా తీసుకుంటే ఇంట్లో నెగెటివ్ శక్తి నిండిపోతుంది. ఇది మనకు తెలియకుండానే డబ్బు సమస్యలు, అనారోగ్యం, కుటుంబ కలహాలు వంటివి తెస్తుందని నమ్మకం. ఈ ఆచారాలు చాలా కాలం నుంచి ఉన్నా వాటి వెనుక ఉన్న అర్థం తెలుసుకోవడం చాలా ముఖ్యం.. శాస్త్రం ప్రకారం ఉప్పు శని గ్రహానికి గుర్తు. దాన్ని ఇతరుల నుంచి ఉచితంగా తీసుకుంటే శని దోషం వస్తుందని నమ్ముతారు. ఇది ఆర్థిక సమస్యలు, ఆరోగ్య సమస్యలు తెచ్చే అవకాశం ఉంది. అందుకే ఉప్పును ఎప్పుడూ ఉచితంగా తీసుకోకుండా కొనుగోలు చేయాలి. ఇతరులకూ ఉచితంగా ఇవ్వకుండా జాగ్రత్త పడాలి. కొంతమంది బంధువులు, స్నేహితులు డబ్బుల పర్సును బహుమతిగా ఇస్తారు. కానీ వాస్తు నిపుణుల అభిప్రాయం ప్రకారం.. ఇతరులు ఇచ్చిన పర్సును వాడటం వల్ల డబ్బు విషయంలో ఇబ్బందులు రావచ్చు. ముఖ్యంగా కుటుంబ సభ్యులు కాకుండా ఇతరులు ఇచ్చిన పర్సులను వాడటం వల్ల ఆదాయంలో స్థిరత్వం ఉండకపోవచ్చు. ఇతరులు ఉపయోగించిన హ్యాండ్ కర్చీఫ్ లు తిరిగి తీసుకోవడం మంచిది కాదు. వాస్తు నియమాల ప్రకారం ఇవి మన ఇంటికి, మనశ్శాంతికి చెడు చేస్తాయి. ఇలా చేయడం వల్ల కుటుంబ సభ్యుల మధ్య గొడవలు, అపార్థాలు ఏర్పడే అవకాశం ఉంది. ఎవరైనా వాడిన గడియారాన్ని తీసుకుని వాడటం వల్ల వారి కాలచక్రం కూడా మనపై ప్రభావం చూపుతుందని నమ్మకం. ముఖ్యంగా ఆ గడియారం వాడినవారు గతంలో ఇబ్బందుల్లో ఉంటే.. వాటి చెడు ప్రభావం మనకూ వస్తుందని వాస్తు చెబుతోంది. అందుకే ఉపయోగించిన గడియారాలను తీసుకోవడం మానుకోవాలి. ఇంట్లో వాడే అగ్గిపెట్టెలు, లైటర్లు వంటి వాటిని ఇతరుల నుంచి ఉచితంగా తీసుకోకూడదు. ఇది కుటుంబంలోని శాంతి దెబ్బతినే అవకాశం ఉంది. వాస్తు ప్రకారం దీని వల్ల మన ఇంట్లో గొడవలు, వాదనలు, భార్యాభర్తల సమస్యలు పెరుగుతాయని చెబుతారు. ఇది రాహు గ్రహ దోషాన్ని కూడా ప్రభావితం చేస్తుందని నమ్మకం ఉంది.